RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 297

శనివారం
నవంబర్ 01, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



సీఎం దిష్టిబొమ్మ దగ్ధం..!

2లో..

- ☐ స్పెషల్ బడ్జెట్ ఇచ్చి..
- ☐ శాశ్వత చర్యలపైనా ఫోకస్
- ☐ తుపాను నష్టాలపై సెంట్రల్ ఫండ్స్ వదులుకోవద్దు
- ☐ నిర్లక్ష్యం వహిస్తే అధికారులకు రాష్ట్ర సర్కారు చర్యలు
- ☐ హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వరదలపై సీఎం రేవంత్ రివ్యూ



# ఓరుగల్లుపై ప్రత్యేక దృష్టి

**వేద న్యూస్, హనుమకొండ :**

ప్రత్యేకంగా బడ్జెట్ ఇచ్చి ఓరుగల్లు మీద దృష్టి పెడతామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏం కావాలో చూడాలని ఆఫీసర్లకు సూచించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని అధికారులకు తెలిపారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు ప్రభుత్వం వెనుకాడదని హెచ్చరించారు. ప్రభుత్వ విధానం మారిందని అధికారులు గుర్తించాలన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి రూపాయి రాబట్టుకుంటుందని, ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదలబోమని స్పష్టం చేశారు. తాత్కాలిక చర్యలపైనే కాకుండా శాశ్వత చర్యలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. వరంగల్‌లో ఉన్న చెరువుల పరిధిలో ఆక్రమణలు ఉన్నాయా? అనేది పరిశీలించాలని, శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని సీఎం అసహనం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయంతో శాశ్వత చర్యలపై దృష్టి పెట్టాలని అధికారులకు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే, వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరదలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమీక్షలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**– 12 జిల్లాల్లో మొంథా ప్రభావం**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణనష్టం, పశు సంపద, పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని అధికారులకు సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలని అన్నారు. అన్ని నివేదికలు సమీకరించిన కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందని తెలిపారు. నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి నిర్ణీత విధానంలో నివేదించాలన్నారు. ఎప్పటికప్పుడు ఈ విషయాలపై మంత్రులు, అధికారులతో సమన్వయం చేసుకుని నివేదించాలని ఆదేశించారు.

**– మృతి చెందిన వారి వివరాలు సేకరించండి : సీఎం**

వరదల్లో మృతి చెందిన వారి వివరాలు సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలన్నారు. పశు సంపద నష్టపోయిన వారికి కూడా పరిహారం ఇవ్వాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఇసుకమేటలు వేసిన ప్రాంతాల్లో ఎన్ ఆర్ ఈజీఎస్ కింద పరిహారం చెల్లించాలన్నారు. ఇళ్లు మునిగిన వారికి రూ.15 వేల చొప్పున పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ల కింద పరిగణించాలని సీఎం అధికారులకు తెలిపారు. వరంగల్ లో మున్సిపల్, నీటిపారుదల శాఖ సమన్వయం చేసుకోవాలన్నారు. వరంగల్ లో డ్రైనేజ్ , రోడ్లు, అభివృద్ధి విషయం ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ స్మార్ట్ సిటీ నిధులను కొంతమేర ఖర్చు చేసి వదిలేశారన్నారు. స్మార్ట్ సిటీ కింద మిగిలిన పనులపై నివేదిక రూపొందించాలని వెల్లడించారు.



# సబ్బని 'కెరీర్ కన్సల్ట్' సందర్శన

**– ఎం రోహిత్‌రావు ఆహ్వానం మేరకు..**
**– కరీంనగర్, హుజూరాబాద్ అభివృద్ధిపై చర్చ**

**వేద న్యూస్, హుజూరాబాద్:**




ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్(ఐటీ) కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ శుక్రవారం 'కెరీర్ కన్సల్ట్' కంపెనీని సందర్శించారు. కరీంనగర్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దివంగత ఎం.సత్యనారాయణ రావు (ఎంఎస్ఆర్) మనమడు మేనేని రోహిత్ రావు ఆహ్వానం మేరకు వారి కంపెనీని వెంకట్ సందర్శించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వారి కంపెనీని సబ్బని విజిట్ చేశారు. రోహిత్ ఆతిథ్యం స్వీకరించిన వెంకట్.. అనంతరం మెన్నేని రోహిత్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు రాజకీయ, వ్యక్తిగత అంశాలపై డిస్కషన్ జరిగినట్లు తెలిసింది. యువతకు ఉపాధి అవకాశాల కల్పన పైన చర్చ చేసినట్లు వినికిడి. కరీంనగర్, హుజూరాబాద్ నియోజవర్గ అభివృద్ధిపై, యువత రాజకీయాల్లోకి రావడానికి, తీసుకురావడానికి నాయకుల పాత్ర పై కూలంకుషమైన విశ్లేషణ చేసినట్లు సమాచారం.

**– అభివృద్ధి ఎజెండాగా డిస్కషన్!**

కరీంనగర్, హుజూరాబాద్ ప్రజలకు సంబంధించిన అంశాలతో పాటు సమగ్ర అభివృద్ధిపైన పలు అంశాలను చర్చించినట్లు తెలుస్తోంది. సేవావాది, యువవాదిగా పేరు గాంచిని సబ్బని వెంకట్ పలు విషయాలను చర్చించినట్లు సమాచారం. కరీంనగర్‌తో పాటు హుజూరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన సమగ్ర అభివృద్ధిపై ఇప్పటికే పలు విషయాలను సబ్బని వెంకట్ పలు సందర్భాల్లో ప్రస్తావిస్తున్న సంగతి తెలిసిందే. కాగా, తమ ఆహ్వానం మేరకు కంపెనీని సందర్శించిన సబ్బని వెంకట్‌ను రోహిత్‌రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. సబ్బని వెంకట్ వెంట ఆయన టీమ్ సభ్యులున్నారు.

# ఇందిరమ్మ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

**వేద న్యూస్,వరంగల్ ప్రతినిధి:**



ఇందిరమ్మ జీవితం యావత్ భారతీయులందరికీ ఆదర్శప్రాయమని దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ధీరవనిత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. శుక్రవారం భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ కాశిబుగ్గ సెంటర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి రాష్ట్ర శాఖ మంత్రి కొండా సురేఖ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గరిబీ హఠావో అనే నినాదంతో దేశంలోని ప్రతి పేద వాడి కడుపు నింపి ఆకలి తీర్చిన గొప్ప నాయకురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ అని చెప్పారు. భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరమ్మ అని స్పష్టం చేశారు. ఆ మహనీయురాలు రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే స్థాయికి ఆమె ఎదిగిన తీరు మనకి ఎంతగానో స్ఫూర్తిదాయకమన్నారు. ఇందిరమ్మ ఈ దేశానికి అందించిన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం ఆచరణీయమన్నారు. తాను తన రాజకీయ జీవితంలో ప్రతి సందర్భంలోనూ%ొ% ఇందిరమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్ళినట్టు వివరించారు. 1964లో ఆమె తండ్రి, భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మరణం అనంతరం ఇందిరా గాంధీ రాజ్యసభకు ఎన్నికై... లాల్ బహదూర్? శాస్త్రి మంత్రిమండలిలో ప్రసారశాఖ మంత్రిగా ఆమె విశిష్ట సేవలు అందించారన్నారు. అనంతరం దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో 1966లో మొదటిసారి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించి... దేశ మొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ చరిత్ర సృష్టించారన్నారు. కాగా, ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టి... మన భారత దేశ స్థితిని గతిని మార్చివేశారని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, రాజ భరణాల తొలగింపు వంటి గొప్ప విప్లవాత్మక పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానమంత్రిగా నిరూపించుకున్నారన్నారు. ఈ దేశ ప్రజలు బాగుపడాలని పడాలని ఎన్నో మంచి పనులు చేయడంతో ఆమెను ఆనాడు దేశ ప్రజలంతా ఇందిరానే ఇందిరా..ఇందిరానే ఇండియా అంటూ కీర్తించారని తెలిపారు. అయితే, దేశంలో అంతర్గత తీవ్రవాదాన్ని రూపుమాపే చర్యల్లో భాగంగా 'ఆపరేషన్ బ్లూ స్టార్'లో అమృత్ సర్‌లోని గోల్డెన్ టెంపుల్ వద్ద చేపట్టిన సైనిక చర్య తర్వాత 1984 అక్టోబర్ 31న తన ఇద్దరు అంగరక్షకుల చేతిలో దారుణంగా హత్యకు గురయ్యారని వాపోయారు. అయితే, ఆమె దేశభక్తి, ధైర్య సాహసాలు, దేశాభివృద్ధికి ఆమె చూపిన మార్గం ఇప్పటికీ దేశ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిచ్చే నాయకురాలిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు మన ఇందిరమ్మ అని చెప్పారు. భారతదేశ సమగ్ర అభివృద్ధికి తీసుకున్న కీలకమైన నిర్ణయాలు, సేవలను ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మననం చేసుకుని ఉక్కు మహిళకు ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, ఇందిరా గాంధీకి మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. 1980 ఎన్నికల్లో మన తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి ఆమె ఎన్నికై ఈ దేశానికి ప్రధానిగా సేవలందించారన్నారు. ఈ నేపథ్యంలోనే మన రాష్ట్రంలో ఉన్న ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఆమె హయాంలోనే మనకు వచ్చాయని, ఆ విధంగా ఇందిరమ్మ మన రాష్ట్ర అభివృద్ధికి ఆనాడే పాటుపడ్డారన్నారు. ఇక ఈ దేశం ఐక్యంగా ఉండేందుకు ఆ మహనీయురాలు చేసిన కృషికి ఇందిరమ్మ పేరు మీద మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అనే బృహత్తరమైన కార్యక్రమం మన ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా చేపడుతుందని అన్నారు. అయితే, ఈ ఒక్క రోజే కాకుండా రానున్న రోజుల్లోనూ ఇందిరమ్మ సేవలను పార్టీలకతీతంగా మనమంతా మననం చేసుకోవాల్సిన అనివార్యత ఎంతైనా ఉందని మంత్రి సురేఖ గుర్తు చేశారు.

# ఉక్కు మహిళ ఇందిర

వేద న్యూస్, ఇల్లందకుంట: దివంగత ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ఇందిరా గాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని చెప్పారు. ప్రధానంగా ఈమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొన్నారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ గారి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు, ఆ మహా నాయకురాలి ఆదర్శంతో నేటి తరం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన నివాసంలో శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ బిల్లుల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మండల నాయకులు పత్తి రాము, నేరుగంటి బాల్ రాజ్, పత్తి లక్ష్మణ్, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# లలిత ఆస్పత్రి లో నేడు ఫ్రీ హెల్త్ క్యాంప్

**- దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి - లలిత దంత వైద్యశాల డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు**

**వేద న్యూస్ , జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ లో గల శ్రీ లలితా దంత వైద్యశాలలో శనివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లలితా దంత వైద్యశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ఉచిత దళిత వైద్యశాల ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తన మాతృమూర్తి లలిత పేరుమీద స్థాపించిన ఈ ఆసుపత్రి.. ప్రజల ఆశీర్వాదంతో 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా.. ఉచిత కన్సల్టెన్సీ తో పాటు ఉచిత వైద్యం అందించి మందులు కూడా అందిస్తామని డాక్టర్ శ్రీకాంత్ రాజు వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కొండూరు కాంప్లెక్స్ సంతోషిమాత గుడికి ఎదురుగా ఆసుపత్రి లో ఉచిత దంత వైద్య సేవ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# 'చరక సంహిత' ఆరోగ్య రహస్యం..

**- ఈ సూత్రాలు పాటిస్తే మీకు ఆరోగ్యం - ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**వేద న్యూస్, జమ్మికుంట:**

ఆయుర్వేద వైద్య శాస్త్ర పితామహుడు చరకుడు రచించిన చరక సంహితలో చెప్పిన ఆరోగ్య రహస్యంను ప్రతీ ఒక్కరూ పాటిస్తే ఆరోగ్యవంతులుగా అందరూ ఉంటారని ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 'చరక సంహిత'లో పేర్కొన్న దాని ప్రకారం.. మిత భుక్తి, హిత భుక్తి, ఋత భుక్తి కలిగి..,శారీరక శ్రమ చేసే వారు ఆరోగ్యవంతులుగా ఉంటారని వెల్లడించారు. మిత భుక్తి అనగా అతిగా తినక పోవడం. అతిగా తినడం వల్ల ఒబెసిటీ(ఊబకాయం) వచ్చే ప్రమాదముంది. హిత భుక్తి అనగా శరీరానికి మేలు చేసే ఆహారం మాత్రమే తీసుకోవడం. హెల్దీ ఫుడ్ హ్యాబిట్స్ మాత్రమే కలిగి ఉండటం. ఋత భుక్తి అనగా అనగా శ్రేష్టమైన ఆహారం. హైజినిక్ ఫుడ్‌ను కంపల్సరీగా తీసుకోవడం. ఇకపోతే ముఖ్యమైనది కష్టార్జితమైన, న్యాయార్జిత మైన ఆహారం తీసుకోవడం అతి ముఖ్యమని చెప్పారు. జీవితంలో నిజాయితీగా ఉండే వారిలో మానసిక సమస్యలు తక్కువగా ఉంటాయి. తద్వారా శారీరక జబ్బులు(సైకో సోమాటిక్ డిసీజెస్) రాకుండా ఉంటాయని డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు.



**- నైతిక జీవనం ముఖ్యం**


ఒక అబద్ధాన్ని కప్పిపుచ్చడానికి మరో వేయి అబద్ధాలు చెప్పవలసి వస్తుందని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి చిట్టిరెడ్డి వెల్లడించారు. అదే సందర్భంలోనూ నిజం ఎప్పుడు బయటపడుతుందోననే భయం తరచూ వెంటాడుతుంటుంది.. ఫలితంగా అది అధిక మానసిక ఒత్తిడికి గురి చేసి మానసికంగా తద్వారా శారీరక జబ్బులకు దారి తీస్తుందని డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. అలా జనం యాంగ్జైటీ, హై బీపీ, దయాబెటిస్, హార్ట్ ఎటాక్స్ వంటి డిసీజెస్‌ను తెచ్చుకుంటారని చెప్పారు. నేరమయ జీవితాలలో ఇవి అధికం ..అందుకే నిజాయితీ జీవితంతో మనశ్శాంతి పొంది ఆరోగ్యాన్ని పెంచుకోవాలని డాక్టర్ సూచించారు. ఇక ప్రతీ రోజూ 45 నిమిషాలపాటు శారీరక శ్రమ చేయడం ద్వారా లైఫ్ స్టయిల్ డిసీజెస్ మీ దరి చేరవు. మీరు ఆరోగ్యవంతులుగా ముందుకు సాగుతారు. పిల్లలకు చిన్ననాటి నుంచే నైతిక జీవనం అలవాటు చేయాలని, తిను, తాగు, ఎంజాయ్ చేయి వంటి కల్చర్‌కు దూరంగా ఉంచడం మంచిదన్నారు.

# మేమింతే!?

- **ఆర్టీసీ బస్సుకు చలాన్లు కట్టం!**
- **ఏడాదిగా పెండింగ్ లోనే ఫైన్ లు**
- **మొత్తం రూ.6 వేల పై చిలుకు జరిమానా**
- **సదరు బస్సు జరిమానాలను ఆఫీసర్లు వసూలు చేయరా?**




**వేద న్యూస్, వరంగల్:**


Telangana Police
Integrated e-Challan System
Vehicle No: AP29Z2557
Number : AP29Z2557
Owner Name : ANDHRA PRADESH STATE ROAD TRANSPORT CORPORATION

| Number | Date | Time | Place of Violation | PS Limits | Violation | Fine Amount | Fine Amount | User Charges | Total Fine | Image |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 4836298 | 26-Apr-2024 | 11:50 | MULUGU ROAD JUNCTION | Hanamkonda Tr PS | Signal Jumping | 1000 | 1000 | 35 | 1035 | Click For Image |
| 5821984 | 10-Jul-2024 | 10:16 | CPO TO MULUGU X ROAD | Hanamkonda Tr PS | Signal Jumping | 1000 | 1000 | 35 | 1035 | Click For Image |
| 7620118 | 29-Jul-2024 | 10:05 | MULUGU ROAD JUNCTION | Hanamkonda Tr PS | Signal Jumping | 1000 | 1000 | 35 | 1035 | Click For Image |
| 3126707 | 09-Aug-2024 | 10:16 | CPO TO MULUGU X ROAD | Hanamkonda Tr PS | Signal Jumping | 1000 | 1000 | 35 | 1035 | Click For Image |
| 1176338 | 16-Nov-2024 | 12:10 | MULUGU ROAD JUNCTION | Hanamkonda Tr PS | Signal Jumping | 1000 | 1000 | 35 | 1035 | Click For Image |
| 044615 | 12-Jan-2025 | 08:57 | UPPAL | Uppal Tr PS | Stopping on the carriage way | 200 | 200 | [illegible] | [illegible] | Click For Image |
| 5715846 | 26-Mar-2025 | 09:49 | KZP TO HNMK | Kazipet Tr PS | Signal Jumping | 1000 | 1000 | 35 | 1035 | Click For Image |
| | | | | | Grand Total : | | 6200 | 245 | 6445 | |

మేమింతే.. ఆర్టీసీ బస్సుకు విధించబడి ఉన్న చలానాలు చెల్లించబోము అన్నట్టుగా అధికారుల తీరు కనబడుతున్నది.! సదరు ఆర్టీసీ బస్సుకు తొలి చలానా విధించి ఏడాదికి పైనే అవుతున్నది. గతేడాది నుంచి ఈ ఏడాది వరకు ఇప్పటికీ మొత్తంగా రూ.6 వేల పైచిలుకు జరిమానా విధించబడి ఉన్నది. అయినా సదరు ఆర్టీసీ బస్సు చలానాల విషయమై పట్టింపు లేనట్టుగా కనబడుతున్నది.

**- ఎప్పుడు వసూలు చేస్తారు?**

సాధారణంగా వాహనదారులు ఎవరైనా ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే... ట్రాఫిక్ పోలీసులు చలానాలు విధిస్తారు. సదరు ఫైనులను ముక్కు పిండి మరీ వసూలు చేస్తారు. అయితే, ఆర్టీసీ బస్సులు సైతం నిబంధనలను ఉల్లంఘించినప్పుడు జరిమానా విధించడం ద్వారా బస్సు డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించేలా.. నియంత్రణ ఉంటుంది. కానీ , నామమాత్రానికే ఫైన్లు విధించి వాటి వసూలును పక్కన పెట్టడం ద్వారా ఏం సంకేతాలు పంపిస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**- ఇది సదరు బస్సు ఫైన్ ల పరిస్థితి**

వరంగల్ నగర ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ బస్సు నంబర్ (ఏపీ 29 జెడ్ 2557) పై ఆరు చలానాలు పెండింగ్లో ఉన్నాయి. సిగ్నల్ జంపింగ్ తో పాటు స్టాపింగ్ ఆన్ ద క్యారేజ్ వే అని పేర్కొంటూ మొత్తం రూ.6,445 ఫైన్ విధించారు. ట్రాఫిక్ పోలీసులు ఎందుకు సంబంధించిన ఫోటోలను సైతం జత చేశారు. కాగా, ఈ ఫైన్లను ఆర్టీసీ అధికారులు ఎప్పుడు కడతారు అనేది మాత్రం ప్రశ్న గానే ఉంది. సాధారణ వాహనదారులు ఏదైనా సిగ్నల్ జంపింగ్ చేస్తే ఫైన్ విధించి.. ముక్కు పిండి మరి వసూలు చేసే అధికారులు.. ఆర్టీసీ బస్సులను సైతం నియమ నిబంధనలు ఫాలో అయ్యేలా.. ఉల్లంఘనలకు జరిమానా విధించి.. వసూలు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దగ్ధం..!




**వేద న్యూస్, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడల పట్టణంలో విద్యార్థుల సమస్యలపై ఆందోళనలు మరింత ఉధృతమవుతున్నాయి. ప్రభుత్వం మరియు సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.విద్యార్థుల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ అమౌంట్ తక్షణం రిలీజ్ చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించిన విద్యార్థుల నాయకులు, 8,500 కోట్ల బకాయి రూపాయలు వెంటనే సాంక్షన్ చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణం స్పందించాలి, లేకపోతే గల్లీ గల్లీ లో అడ్డుకుంటామని ఆఫీస్ లను ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల నిధుల జాప్యం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నాయకులు, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను చేపడతామని తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

**- జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి**

**వేద న్యూస్ , హైదరాబాద్ :**

దేశంలో బీసీల జనాభా ప్రకారంగా రిజర్వేషన్లు అమలు చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. హైదరాబాదులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి బీసీలు వారికి చెందవలసిన రిజర్వేషన్ వాటాలను పొందలేక తీవ్ర నష్టానికి గురవుతున్నారని వారి రిజర్వేషన్ల కోసం దేశంలో ఉన్న.. పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడిని తేవడంలో ఎందుకు విఫలమవుతున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కులాల వారిగా వారి వారి రిజర్వేషన్ వాటాలను పొందుకునే హక్కును పాలకవర్గాలు ప్రజలకు అందించాలని.. వారి హక్కులను హరించడం ఏ రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న సమర్థించే విషయం కాదన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ద్వారా వారి వారి వాటాల ఫలాలను వారు అనుభవించకుండా చేస్తున్న ప్రభుత్వాల తప్పిదమేనని.. దేశంలో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ల ఖరారును పార్లమెంట్లో బిల్లు పెట్టి ప్రతి పార్లమెంటు సభ్యులు బిల్లు పాస్ అయ్యేందుకు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను విస్మరించే పరిస్థితి సరికాదని బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2 కే రన్

**వేద న్యూస్, రుద్రూర్ :**

స్వతంత్ర భారతాన్ని తీర్చిదిద్దిన రూపశిల్పి, భారత తొలి ఉప ప్రధానీ సర్ధార్ వల్లాబాయ్ పటేల్ జయంతి సందర్భంగా, రాష్ట్రీయ సమన్వయ దివాస్ ను పురస్కరించుకొని రుద్రూర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బర్ నగర్ ఫుడ్ సైన్స్ కళాశాల వద్ద 2 కె రన్ ను నిర్వహించారు. ఈ 2 కె రన్ లో పోలీసు సిబ్బంది, ఫుడ్ సైన్స్ కళాశాల విద్యార్థులు, ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత సమైక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించుకున్నారు.ప్రిన్సిపాల్ దేవరాజం మాట్లాడుతూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత ఏకీకరణలో చూపిన నాయకత్వం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిందన్నారు. దేశంలోని 565 సంస్థానాలను ఒకే భారత సమాఖ్యగా విలీనం చేయడం పటేల్ అసమాన కృషి అని విద్యార్థులకు వివరించారు. ఆయన చూపిన దేశభక్తి, దృఢనిశ్చయాన్ని ప్రతి భారతీయుడు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లెక్చరర్లు మాట్లాడుతూ, పటేల్ దేశ సేవలో చూపిన త్యాగం, క్రమశిక్షణ, కఠిన నిర్ణయ సామర్థ్యం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వం వల్లే భారతదేశం నిజమైన ఐక్యతా భావంతో ముందుకు సాగిందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితం ఆధారంగా రూపొందించిన డాక్యుమెంటరీని వీక్షించారు. ఆయన బాల్యం, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం, రాష్ట్రాల ఏకీకరణలో చూపిన నాయకత్వం వంటి అంశాలు అందులో చూపించారు. చివరగా ప్రిన్సిపాల్ దేవరాజం విద్యార్థులను దేశ ఐక్యత, సామరస్య భావాలను పెంపొందించుకోవాలని, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన మార్గంలో నడవాలని సూచించారు.

# గాలి కుంట వ్యాధులు సోకకుండా ముందస్తు టీకాలు

**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో ఉన్న పశువులకు స్థానిక పశు వైద్యాధికారి సునిల్, ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని నూటా ఇరవై తెల్లజాతి పశువులకు, నూటఇరవయిఐదు నల్ల జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ గ్రామ కార్యకర్త పోరండ్ల భానుమతి మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే పశువులకు రైతులు నివారణకు టీకాలు వేయించి మూగజీవాలను రక్షించుకోవాలని ఆర్థికంగా వారు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రవి, రమేష్ బాబు, సదానందం, ప్రజ్వాల్ డైరెక్టర్ ఎడ్ల రజిత, పిన్నింటి కిషన్ రెడ్డి, చిట్టీరెడ్డి జయపాలరెడ్డి ,రాజిరెడ్డి, చిట్టీరెడ్డి సాంబరెడ్డి, బొగం సాంబరాజు ,మందడి రాజు, పున్నం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# ‘ఆదిత్య’లో నాణ్యమైన వైద్య సేవలు

**– ఆడవారి కోసం ప్రత్యేకంగా మోనోపాజ్ క్లినిక్**

**– 24/7 అందుబాటులో స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ గ్రీష్మ ఒగ్గు**

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో సురక్షిత, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. మహిళలకు డాక్టర్ గ్రీష్మ ఒగ్గు, కన్సల్టెంట్ అబ్‌స్టెట్రిషియన్, గైనకాలజిస్ట్, సర్టిఫైడ్ మోనోపాజ్ ప్రాక్టీషనర్, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ చక్కటి వైద్యం చేస్తున్నారు. 24/7 ఆమె ఆస్పత్రిలో అందుబాటులో ఉంటున్నారు. ఆడవారికి గర్భం వచ్చిన నాటి నుంచి 9 నెలల వరకు సురక్షిత, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. నార్మల్, సిజేరియన్.. కాన్పులు చేస్తారు. కాగా, నొప్పి లేకుండా నార్మల్ డెలివరీ (ఎపిడ్యూరల్ అనాల్జిసియా)కి ప్రాధాన్యతనిస్తారు. దీని వల్ల నార్మల్ డెలివరీ నొప్పి లేకుండా జరుగును. సాధారణ ప్రసవానికి ప్రయారిటీ ఇస్తూ తల్లీ బిడ్డల క్షేమమే ధ్యేయంగా వైద్య సేవలను అందిస్తున్నారు.

**– ప్రత్యేక చికిత్సలూ అందుబాటులో**

ఆడపిల్లలందరికీ 15 ఏండ్ల తర్వాత హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ఆదిత్య ఆస్పత్రిలో అందిస్తారు. పెళ్లి అయి చాలా కాలం పిల్లలు లేని వారికి, ప్రెగ్నెన్సీ అంది రిపీటెడ్‌గా అబార్షన్ అవుతున్న వారికి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నారు. ఇక మహిళలు ఎవరికైతే పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావం అయ్యే వారికి, కడుపులో నొప్పి వచ్చే వారికి ..ఇలాంటి ఇబ్బందులు ఉన్న వారికి ప్రత్యేక చికిత్సలు ఇస్తున్నారు. రుతుస్రావం ఆగిపోయిన ఆడవారికి జమ్మికుంటలో తొలిసారి మోనోపాజ్ క్లినిక్ ప్రారంభించబోతున్నట్టు డాక్టర్ గ్రీష్మ తెలిపారు. దీని వల్ల ఎవరైతే హార్ట్



ఫ్లషెస్, యోని పొడిబారిపోవడం, నిద్ర పట్టకపోవడం.. ఇలాంటి ఇబ్బందులు ఉన్న వారికి ప్రత్యేక చికిత్సలు అందించనున్నారు అందరూ ఈ చికిత్సను వినియోగించుకోవాలని సూచించారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులు

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలుగందుల ప్రసాద్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వైస్ చైర్మన్. మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ గారని, ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొని శక్తిమంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. ఇందిరాగాంధీ దేశానికి అందించిన నిరుపమాన సేవలు నాటితరం నాయకులకే కాదు నేటితరం నాయకులకు సైతం స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని, బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, గరీబీ హఠావో వంటి గొప్ప పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానిగా ఇందిరాగాంధీ. నిరూపించుకున్నారని అన్నారు. ఇందిరా గాంధీ భారతదేశ ఏకైక మహిళా ప్రధానమంత్రిగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తినిచ్చే నాయకురాలిగా కూడా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని వెల్లడించారు. ప్రతి మహిళకు ఆమె చూపిన ధైర్యం, అంకితభావం నేటికీ స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



ఎలగందుల ప్రసాద్, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాట్ల వీరేశం, మచ్చ రాజేశం, అల్లిపు రజినీకాంత్, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి జమాల్, మండల నాయకులు వర్కోల్ మల్లయ్య, రవి ఆదిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన జాగిరి రమేష్, ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఇల్లు కట్టడం పూర్తి అయ్యింది. తన నూతన గృహప్రవేశం కొరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి తమ నూతన గృహప్రవేశానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య, జాగిరి రమేష్, గంగాధర లక్ష్మణ్, ఉన్నారు.

# ఐకమత్యమే మహా బలం

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోపోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా ఉదయం ఇల్లంతకుంట బస్టాండ్ నుండి 2కె రన్ ఈకార్యక్రమం ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పోలీసులతో పాటు విద్యార్థిని , విద్యార్థులు, యువతి, యువకులు, వాకర్స్, క్రీడాకారులు. రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ అలాగే స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు ఇద్దరు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహేశ్ బాబా సాహెబ్ గీతే. ఆదేశానుసారం రన్ ఫర్ యూనిటీ స్లోగన్ మీద 2కె రన్ నిర్వహించడం జరిగిందన్నారు. దీని ముఖ్య ఉద్దేశం యూనిటీ ఆఫ్ ద పవర్ అంటే ఐకమత్యమే మహా బలం కలసి ఉంటే కలదు సుఖం నేటి సమాజంలో అందరం కలిసే ఉంటే నే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై అశోక్ కుమార్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు, మాజీ సర్పంచ్ మామిడి సంజీవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బీజేపీ మండల సీనియర్ నాయకులు మల్లేశంతో పాటు విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు, యువకులు, పోలీసు సిబ్బంది తో పాటు ఇల్లంతకుంట వాకర్స్ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందించాలి

**– జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రైతులు అరిగోసపడుతున్న స్థానిక ఎమ్మెల్యేకు రైతులను పరామర్శించే సమయం లేదా వేలాది ఎకరాల్లో వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి దాచారం బాణప్ప చెరువుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి ఇల్లంతకుంట మండల వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో వరి, పత్తి పంటలు దెబ్బతిని రైతులకు తీరని నష్టం వాటిల్లిందని మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేలాది క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దైపోయిందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 15 రోజుల క్రితం ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారే తప్ప తూకం వేసి ధాన్యం మిల్లులకు.తరలించలేదన్నారురైతులు ధాన్యం తడిసి, పంటలు దెబ్బతిని అరిగోస పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే కు రైతులను పరామర్శించే సమయం లేదా అని ప్రశ్నించారు.తడిసిన ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు దెబ్బతిన్న వరి, పత్తి పంటలకు ఎకరాకు 30 వేలు నష్టపరిహారం అందించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.దాచారంలో భారీ వరద ప్రవాహానికి తెగిన బాణప్ప చెరువు కట్టకు వెంటనే మరమ్మతులు చేపట్టడంతో పాటు చెరువు తెగి వరద ప్రవాహానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని కోరారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం




**వేద న్యూస్, చొప్పదండి :**

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యతా దినోత్సవంను ఎస్సై నరేష్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా స్కూల్ విద్యార్థులతో జరుపుకున్నారు. ఈ సందర్భంలో ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబరు 31న జరుపుకోవాలని భారత ప్రభుత్వం గుర్తించి ఈ నెల 24న ప్రకటించిందని ఆధునిక భారతదేశన్ని నిర్మించిన మహా నాయకులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని దేశ చరిత్రలోనే అత్యంత సంక్లిష్ట సమయంలో విభజన పరిస్థితులలో ఆయన కృషి మరువలేనిది దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడిన తీరు సాటిలేనిది అని, బ్రిటిష్ పాలకుల కుయుక్తులతో ముక్కలు కాకుండా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేసారని, సమైక్య భారత నిర్మాతగా ప్రధాన శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని విద్యార్థులతో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శరత్ చంద్ర ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీధర్, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ వై. భార్గవి, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లలపై వేధింపులు సహించేదిలేదు

**వేదన్యూస్,గంగాధర :**



గంగాధర మండలంలోని కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనపై శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, ఏమైనా సమస్య ఉంటే తక్షణమే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. “ఆడపిల్లలను వేధిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టం అని సమస్య తెలిసిన నిమిషాల్లోనే నిందితుడిపై చర్యలు తీసుకునేలా చేస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, నిందిత అటెండర్‌ను, విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెచ్‌ఎంను సస్పెండ్ చేయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే తనకు నేరుగా సమాచారం ఇవ్వాలని, తాను “పెద్దన్నలా అండగా ఉంటానని” ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, వైస్ చైర్మన్ వేముల భాస్కర్, తాసిల్దార్ అంబటి రజిత, ఎండివో రామ్, ఎంఈఓ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, పడాల రాజన్న, సాగి అజయ్ రావు, బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, రోమాల రమేష్, పడితపల్లి కిషన్, రాచమల్ల భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, కర్ర బాపు రెడ్డి, నగేష్, మహేష్, ఆనంద్, ముచ్చ శంకరయ్య, మంత్రి మహేందర్, గంగాధర ప్రవీణ్, మ్యాక్ వినోద్, వంగల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు

**వేద న్యూస్, చొప్పదండి :**



చొప్పదండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయల నిధులు, నూతన వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి శుక్రవారం రోజు స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది, అధికారులతో కలిసి చొప్పదండి శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, వాకర్స్ టీం సభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి చొప్పదండి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువా కప్పి సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 150 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి..



**వేద న్యూస్, చొప్పదండి :**

స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరెస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఐక్యం చేయడంలో ఎంతో పాటు పడ్డాడని మరియు స్వాతంత్ర తెలంగాణ ఏర్పడడంలో తన కృషి ఎంతో ఉందని తెలిపారు. దేశాన్ని సంఘటితం చేయడంలో ఆయన చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం ఆయన పుట్టినరోజును రాష్ట్రీయ ఏక్తా దివస్ గా పరిగణించింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ, డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్, అధ్యాపక బృందం జగన్, రాజేశం, మౌనిక, రేఖ, వందన, సతీష్ , లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వేద న్యూస్

శనివారం నవంబర్ 01, 2025

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా ఫెరియా వై ఫియాస్టా

**వేద న్యూస్, హైదరాబాద్ :**



నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ఫెరియా వై ఫియాస్టా వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ ప్రో వైస్ చైర్మన్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డీపీఎస్ విద్యార్థులు జాతీయ గీతాలాపన చేయగా అనంతరం మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, ప్రిన్సిపల్ తురగ పద్మజ్యోతి జ్యోతి ప్రజ్వాలన చేశారు. ఫెరియా వై ఫియాస్టా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సంగీత కచేరి, మాక్ పార్లమెంట్, సాంప్రదాయ కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ "ఫెరియా ఫియాస్టా లాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి ముందుగా అభినందనలు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడమే కాకుండా రాష్ట్రానికి, దేశానికి సేవ చేసేవారిగా తీర్చిదిద్దడానికి ఎంతగానో దోహదపడతాయి. మారుతున్న కాలానికి, టెక్నాలజీకి అనుకూలంగా విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే మహోత్తర బాధ్యత ఉపాధ్యాయులదే. రాష్ట్ర భవిష్యత్తు, దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉంటుంది. నేటి విద్యార్థులే రేపటి డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, రాజకీయ నాయకులు, గొప్ప గొప్ప బిజినెస్ మ్యాన్స్ గా రూపుదిద్దుకుంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. విద్యతో ఈ ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులను" ఉత్తేజపరుస్తూ ప్రసంగించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ" రైజింగ్ తెలంగాణలో భాగంగా రాష్ట్రంలో వందలాది కంపెనీలు పెట్టుబడులు, పరిశ్రమలు పెట్టడానికి ముందుకొస్తున్నాయి. ఐటీ, ఇండస్ట్రియల్ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏఐలో ఎన్నో సరికొత్త టెక్నాలజీలు రోజురోజుకి అప్‌డేట్ అవుతున్న తరుణంలో విద్యార్థులు సైతం కేవలం పాఠ్యపుస్తకాల్లో ఉన్న నాలెడ్జ్ తో పాటు బయట మారుతున్న కాలానికి, టెక్నాలజీకి అనుకూలంగా నాలెడ్జ్ ను సంపాదించుకోవాలి. ఫెరియా ఫియాస్టా లాంటి మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు డీపీఎస్ యాజమాన్యం, ఎమ్మెల్సీ మల్క కొమరయ్యకి కృతజ్ఞతలు చెబుతున్నాను" అని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ " ఫెరియా ఫియాస్టా వేడుకల్లో భాగంగా నిర్వహించిన మాక్ పార్లమెంట్ లాంటి కార్యక్రమం విద్యార్థులను రేపటి నాయకులుగా తీర్చిదిద్దడానికి సహాయపడతాయి. ఈరోజు విద్యార్థులే రేపటి తరానికి రాజకీయ నేతలుగా మారతారు. మాక్ పార్లమెంట్ కార్యక్రమం అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలు ఎలా జరుగుతాయి. ప్రజల సమస్యలపై ఎలాంటి చర్చ జరుగుతుంది. దేశ ప్రజలకు అవసరమైన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో పాటు చట్టాలు రూపకల్పన లాంటి పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తాయి. ఇక్కడ ఉన్న విద్యార్థుల్లో రేపటి రోజున గొప్ప గొప్ప నాయకులుగా తయారయ్యేవాళ్లు ఉన్నారు. కాబోయే వైద్యులు, ఇంజనీర్లు, లాయర్లు ఉన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్తు, దేశ భవిష్యత్తు మీపైనే ఆధారపడి ఉంది. ప్రపంచంలో నంబర్ త్రీ ఎకానమిక్ డెవలప్మెంట్ కంట్రీగా ఉన్న మన దేశం రాబోయే రోజుల్లో నంబర్ వన్ కంట్రీగా నిలుస్తుంది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ కేవలం విద్యను మాత్రమే కాకుండా క్రీడా, రాజకీయ, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా టెక్నాలజీని విద్యార్థులకు అందజేస్తూ గొప్ప పౌరులుగా తీర్చి దిద్దుతుందని " అన్నారు. డీపీఎస్ నాచారం ప్రిన్సిపల్ తురగ పద్మజ్యోతి మాట్లాడుతూ " డీపీఎస్ నాచారం విద్యకే కాదు అన్ని విషయాలకు ప్రాధాన్యత ఇస్తుంది. విద్యతో పాటు సాంకేతిక, క్రీడాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అనేక అంశాల్లోనూ మెళుకువలను నేర్పించి ఈ రాష్ట్ర, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే భావి నిర్మాతలుగా తయారు చేస్తుందని" తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎస్ ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిర గాంధీ , పటేల్ చిత్రపటానికి నివాళులు

**వేద న్యూస్,శాయంపేట:**



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఇందిర గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కీర్తి ప్రతిష్టలను నలమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని అన్నారు. భారతదేశ తొలి మహిళ ప్రధానిగా అనేక సంస్కరణలు అమలు చేసి పెద్ద అభ్యున్నతికి కృషి చేసిన దిర వనితగా ఇందిరాగాంధీ అనివారు అన్నారు. గరేబి హటావో నినాదంతో పేదలకు కనీస అవసరాలు అయినా కూడు, గూడు ,గుడ్డ కల్పించి రాజా ఆభరణాలను రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరమ్మనే అని వారు కొనియాడారు .ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేని ఆమె ఆశయాలు కొనసాగించాలని వారు కోరారు. అలాగే భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక దేశంలోని సంస్థానాలన్నీ ఏకం చేసి దేశం ఐక్యంగా ఉండాలని చేసిన మహనీయులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వారు అన్నారు. ఉక్కుమనిషి భారత తొలి ఉప ప్రధాని దేశ తొలి హెూం మంత్రిగా విశేష సేవలు అందించారు. ధ్రుడమైన సంకల్పం ఆయన సొంతం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ , చిందం రవి, ఎండి రఫీ, మారేపల్లి రాజు , కట్టయ్య ,ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు మారపల్లి రాజేందర్, సదయ్య ,బాసాని మార్కండేయ ,బాసాని రవి, చిరంజీవి ,రంగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రభుత్వ విప్

**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా :**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే ప్రజా దర్బార్ యొక్క ముఖ్య ఉదేశ్యమని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం కేదారిపురం గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతులు రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రజలు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఐక్యంగా ఉంటే దృఢంగా ఉంటాం

**వేద న్యూస్, ములుగు:**




ఐక్యంగా ఉంటే దృఢంగా ఉంటామనే సందేశాన్ని అందించడమే ఐక్యత దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని పస్రా ఇన్స్పెక్టర్ పి.దయాకర్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ అక్టోబర్ 31 సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పస్రా సర్కిల్ పరిధిలో పస్రా సెంటర్ నుండి గోవిందరావుపేట వరకు మూడు కిలోమీటర్ల రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ఇందులో దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వము అలాగే ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల ప్రకారం ఐక్యత దినోత్సవం - ఏక్తా దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని సీఐ తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం భారత దేశాన్ని సమగ్రంగా, బలంగా నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన దేశ తొలి హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31 ను భారత ప్రభుత్వం జాతీయ ఐక్యతా దినోత్సవం గా ప్రకటించి, 2014 అక్టోబర్ 24న అధికారికంగా గుర్తించింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ దయాకర్,అలాగే ఇతర పోలీస్ అధికారులు కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అపూర్వమైనది. స్వాతంత్ర్యం అనంతరం దేశవ్యాప్తంగా ఉన్న 565 సంస్థానాలను ఒకే భారతావనిగా విలీనం చేయడం ద్వారా జాతీయ సమైక్యతకు శ్రీకారం చుట్టారు. ఇది ఆయన దూరదృష్టి, దేశప్రేమ, దృఢ సంకల్పానికి నిదర్శనం." అని అన్నారు. మన మందరం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు సూచించిన ఐక్యతా సిద్ధాంతాలను ఆచరిస్తూ, భారతదేశ సమగ్రతను కాపాడే దిశగా కృషి చేయాలి." అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ.కమలాకర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,పిఎస్ఐలు ఆంజనేయులు, సతీష్, మధుకర్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పౌరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## -ఎల్లుపేట్ బీజేపీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**వేద న్యూస్,టేక్మాల్ :**



మొంథా తుఫాన్ తో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలోని అనేక పంటల మీద ప్రభావం చూపింది. ముఖ్యంగా కోతకు వచ్చినటువంటి వరి పంట రైతులు కోస్తామని సిద్ధమవుతున్న సమయంలో వర్షంతో వరి పంట పూర్తిగా నేల మట్టమయింది. పంటను కోసే పరిస్థితులు లేనందున రైతులు పెట్టినటువంటి పెట్టుబడి రానటువంటి పరిస్థితిలో తుఫాన్ ముంచేసింది. అదేవిధంగా పత్తి పంట ఏరే దశలో ఉన్నటువంటి పత్తి పంట వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నది. పత్తి చెట్టు నుండి పత్తి తీసే పరిస్థితులు లేదు. పత్తి మొగ్గలు పూర్తిగా భూమి పాలైనవి. మొక్కజొన్న పూర్తిగా నేల మట్టమయింది. అకాల తుఫాన్ తో అనేక పంటలపై రైతులు పండించిన పంటలకు పెట్టినటువంటి పెట్టుబడి రాక అప్పుల లో కూర్కపోయే పరిస్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రతి ఎకరానికి ముప్పై వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె, సురేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# శశిధర్ రెడ్డికి మాతృవియోగం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వేములపల్లిమండల కార్యదర్శి కామ్రేడ్ పాదూరు శశిధర్ రెడ్డి మాతృమూర్తి పాదూరు సుగుణమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. స్థానిక సిపిఎం నాయకుల ద్వారా సుగుణమ్మ మరణ వార్త తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు సుగుణమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాదూరు శశిధర్ రెడ్డి గోవర్ధన దంపతులతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం

**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా:**



పార్వతీపురం మండలంలో ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపినట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. డంపింగ్ యార్డ్ వద్ద వ్యర్థాన్ని రీసైక్లింగ్ చేసే యూనిట్లు ఆయన శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను సంపదగా మార్చినట్లు ఎమ్మెల్యే వివరించారు. తరుణ్ ఏజెన్సీ చెత్తను రీసైక్లింగ్ చేసే చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. దశలవారీగా చెత్తనంతటిని రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. కొన్ని దశాబ్దాలుగా దుర్గంధ భరితంగా ఉండే ఈ ప్రాంతం పచ్చని వనముగా తయారు చేసే ప్రణాళిక సిద్ధం చేశామని ఎమ్మెల్యే వివరించారు. చెత్త అంతటినీ రీసైక్లింగ్ చేసిన తర్వాత అక్కడ మొక్కలు తదితర వాటిని పెంచి సుందరమైన వనంగా తీర్చిదిద్దుతామన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య త్వరలోనే పూర్తిగా పోతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏదైనా మాట ఇచ్చిందంటే దానిని చేసి చూపుతుందని మరోసారి రుజువు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీపిపి ఏడీఈ కుటుంబానికి టీఎస్ జేయూ నేతల పరామర్శ

**వేద న్యూస్, భూపాలపల్లి :**

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఏడీఈ,కేటిపిపి బ్రాంచ్ సెక్రటరీ మాకుల సంతోష్ తండ్రి మాకుల అశోక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నేతలు శుక్రవారం హనుమకొండలోని వారి స్వగృహంలో పరామర్శించి,మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.జే.యూ.రాష్ట్ర ఆర్గనైజినింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ తదితరులు ఉన్నారు.




Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073